శ్రీమతే రామానుజాయ నమః

జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే నారాయణాయ నమః

శ్రీమన్నారాయణ రామానుజయతిభ్యో నమః


పరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ
రామానుజ చిన్నజీయరు స్వామి వారి మంగళాశాసనాలతో.....

పరమహంస పరివ్రాజకులు

# శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామివారి

## 118వ తిరునక్షత్ర మహోత్సవ శుభాహ్వానము

తేది: 26.08.2026 నుండి 30.08.2026 వరకు



**శ్రీమదుభయవేదాంతాచార్య పీఠం**
**శ్రీశ్రీశ్రీ జీయరుస్వామివారి బృందావనం, వాసుదాసాశ్రమం**
**నడిగడ్డపాలెం, చుండూరు మండలం॥, గుంటూరుజిల్లా - 522318**

Scanned with OKEN Scanner

శ్రీమన్నారాయణ రామానుజ యతిభ్యో నమః

ఉత్తరాభాద్ర నక్షత్రే శ్రావణే సౌమ్య వత్సరే । ఆవిరాసీద్గురుః శ్రీమన్నారాయణ యతీశ్వరః ॥

ప్రియ భగవత్ బంధువులారా!

కలియుగంలో మానవులను తరింపజేయటానికి వచ్చినదే ఆచార్యుల అవతారం. మంత్రరాజమైన అష్టాక్షరీ మంత్రమును ఎల్లరుకూ ఉపదేశించి, విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని దిగంతాలకు వ్యాప్తి చేసిన భగవద్రామానుజాచార్యుల వారి అపర అవతారమే మన ఆచార్యులు

శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారు.



శ్రీవైష్ణవ జనోద్ధరణకై 1954 సం॥లో సన్యాసాశ్రమం స్వీకరించారు. శ్రీవారు సత్యసంకల్పులు అగుటచే 40 రోజులు బదరీనాథ్‌లో అష్టాక్షరీ కోటి హవన క్రతువును నిర్వహించారు. ఆ సేతు సీతచలపర్యంతం 9 సం॥ల పాటు 108 శ్రీరామ మహాక్రతువులు, 5 సం॥ల పాటు నాలుగు వేదముల హవనముతో 108 స్వాధ్యాయ జ్ఞాన యజ్ఞములు, గోదావరి కృష్ణానదుల పుష్కరముల సందర్భముగా బ్రహ్మ యజ్ఞములు, నిర్వహించి, లక్షలాదిమందికి అష్టాక్షరీ మంత్రాన్ని కటాక్షించి, తరింపజేసిన అవతార పురుషుడు మన శ్రీ పెద్ద జీయరుస్వామివారు. అట్టి మన శ్రీస్వామివారు అవతరించిన రోజు శ్రావణమాసం, ఉత్తరాభాద్ర నక్షత్రం అనగా 30.8.2026. ప్రతి సం॥ మాదిరిగానే 5 రోజుల పాటు స్వామివారి తిరునక్షత్ర ఉత్సవాలను నిర్వహించుకుంటున్నాము. 29వ తేదిన ఉదయం సుదర్శన, నారసింహ హోమం, సాయంత్రం గరుడవాహనసేవ. 30వ తేదీ తిరునక్షత్ర కార్యక్రమం జరుగును. శ్రీ జీయర్‌స్వామివారి ఉత్సవ మూర్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గం॥లకు నవకలశ స్నపనము వివిధ పరిమళ పుష్పములతో పాదార్చన కార్యక్రమము జరుగును. ది.30.8.2026 శ్రీస్వామివారు అవతరించిన రోజున ఉదయం రథోత్సవం, అనంతరం 108 కలశములతో స్వామి ఉత్సవ, ధృవమూర్తులకు అభిషేకము జరుగును.

కావున ఈ మహోత్సవములలో శ్రీవారి శిష్యులు, అభిమానులు, భగవద్బంధువులు అందరూ అశేషసంఖ్యలో పాల్గొని, విశేషమైన ఆచార్య అనుగ్రహంతో పెరుమాళ్ళ కటాక్షాన్ని పొందగలరని ఆశిస్తున్నాము. విచ్చేసిన భక్తులకు విశేష తదీయారధన జరుగును.

## నిత్య కార్యక్రమములు

**ది. 26.8.2026 నుండి 30.8.2026 వరకు**

**ఉదయం**

| | |
|---|---|
| 6.00 | సుప్రభాతం, నిత్యారాధన |
| 7.30 | సేవా కాలము, నివేదన, శాత్తుముత్తై, తీర్థగోష్ఠి |
| 8.30 | వేద ఇతిహాస, పురాణ స్తోత్ర దివ్యప్రబంధ పారాయణలు |
| 12.00 | తీర్థప్రసాద గోష్ఠి, తదీయారాధన |
| 3.00 | శ్రీస్వామివారి ఉత్సవమూర్తులకు నవకలశ స్నపనము |
| 4.00 | ఆచార్య వైభవ ప్రవచనములు, పుష్పాలతో పాదార్చన,గోష్ఠి |

**సాయంత్రం**

| | |
|---|---|
| 5.30 | శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ, |
| 6.00 | వేద ఇతిహాస, పురాణ స్తోత్ర దివ్యప్రబంధ పారాయణలు |
| 8.00 | మంగళాశాసనం, శాత్తుముత్తై, తీర్థప్రసాద గోష్ఠి |

## కైంకర్య వివరములు

| | |
|---|---|
| ఒక రోజు పూర్తి యాజమాన్యం | రూ.25,000/- |
| గరుడవాహన సేవ | రూ. 8000/- |
| 108 కలశ అభిషేకమునకు | రూ. 5,000/- |
| ఒకపూట ప్రసాదమునకు | రూ. 5,000/- |
| శ్రీ ఆంజనేయస్వామివారికి వడమాల, (29.8.2026) ఆకుపూజ | రూ. 3,000/- |
| సుదర్శన, నారసింహ హోమం | రూ. 3000/- |
| ప్రతిరోజు శ్రీజీయర్‌స్వామివారి ఉత్సవమూర్తుల అభిషేకమునకు | రూ. 2,000/- |

పై విధముగనే కాక, యథాశక్తి ధన వస్తురూపములో తమ కైంకర్యములను మనియార్డర్ ద్వారా కాని, బ్యాంకు ద్వారా గాని శ్రీమదుభయవేదాంతాచార్య పీఠం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చుండూరు ద్వారా

అకౌంట్ నెం - 078110011000604 ; IFSC: UBIN0807818 సమర్పించవచ్చును. (వాటి వివరాలను ఈ క్రింది నెంబర్లకు తెలియచేయగలరు.)


**వివరములకు**

**శ్రీమదుభయవేదాంతాచార్య పీఠం,**

నడిగడ్డపాలెం (పోస్ట్), చుండూరు మండలం, గుంటూరు జిల్లా - 522 318

ఫోన్ : 08645 272929, 8019085533, 9491893290


Scanned with OKEN Scanner